# చిన్నకథ

కొండగారు దాటి, ఉండీ కొచ్చేంతవరకూ, గాలివాన విసురూ—చిటపట చినుకుల జడివాన—వుండీ వుడిగీ వెంట వుంటూనే వుంది.

"ఈ ప్రయాణం యేవిటో ! యిట్టా, యీ రెండిళ్ల బంధీలో యిల్లు చేరటం ?"—

అని ఆకాశం వంక కానేవూ—లనెడినట్టుగా వున్న మనమడి వంక మరి కానూ—దిక్కు తోచక—దిక్కు దిక్కు మంటూ చూసూ, కూర్చొంది—నరసమ్మగారు.

కాటుక మేఘాలు కొన్ని నీటి బరువుతో తూలితూలికమటుతూ పోతున్నాయి. మరికొన్ని తెలి మబ్బులు, రాజపుత్రులానా జాగీర్లు వీరినట్టు, చీలుతూ నలువైపులకూ త్రోసుకుపోతున్నాయి. నరసమ్మగారు గాలివాన చేసిన భీభత్సానికి కిమ్మపోయా, బండీ తోలుతున్న కోటయ్యను లొంగరగా కొంచకి చేరేలాగు చూపుని మెట్టకి

శ్రీ

## 'రాఘవ'

చేస్తూ వుంది. ఇంటలో బండి, దమని వుండీలో వంక బరిగే— ప్రాంతం దా పు ల కొచ్చింది. అంతవరకూ, మనకి వాతావరణాన్ని చూస్తూన్న మనవడు గోపీ, జర్రున—తొట్లోకి జారుకొని—వాదారి వైపుకి చూస్తూ—అశ్చర్యంగా—

"ఇదేవా బామ్మా ! నంత బరిగేసోటు. ఇక్కడ్కడో పెద్ద చెట్టు పడిందిట. అయిక్కుంనే వాళ్లంతా వచ్చుపోయార్ట. కూదాన్నా! చూసొద్దామా! బామ్మా!"

ఆశ్చర్యంతోపాటు కుతూహలాన్ని కూడా చూపడంతో, నరసమ్మగారు పులికిస్తూనే—

"అది సరేగానీ, నీ కీ సంగతి ఎవరు చెప్పారో నాన్నా!—"గొమ్మగా, అదుగురూ—గారికి దేనన పొదాబట్టుని పైకి తోసింది.

"మన కోట! బామ్మా !"

"ఎప్పుడ్రా!"—నరసమ్మగారు గుర్తుకి రాకే అంది.

"బండి కట్టేముందు, ప్రొద్దున సేలో అంటంలా! అప్పుడు విన్నాను బామ్మా!"

"మా నాయనే! నీ కెంత జ్ఞాపకంలా! ప్రతి దీనూ" గోపీ తెలివితేటలకి మురిసిపోయింది.

"అందుకని బామ్మా! మనసే ఆ సంతోషే పోయి—ఆ పడిన చెట్టునీ—చచ్చిన ఆ బిచ్చగాళ్లనీ, చూసొద్దాం—ఎట్లా వున్నారో ?"

"వా గ్గెట్లా వుంటే నీ కెందుకుగానీ, ఇప్పు డటు వద్దులే!"

"ఎందుకని బామ్మా ?"

"ఎందు కేమిటరా ? నువ్వు చూస్తే జడుసుకుంటావ్, చిన్నవాడివి గదూ! అందుకని చక్కగా మనం వెరువుగట్టు మీదుగా పోదాం. లే— యిదీ చూసుకుంటూ . . . ఏం ?"

గోపీ ఉత్సాహాన్ని తగ్గించటం కోసం, అనుకుంటూ నరసమ్మగారు.

"అలా వీల్లేదు బామ్మా ! ఏమైనా సరే అక్కడికి వెళ్లాల్సిందే! మన వూళ్లో—మౌలాలిలో పడి—శకుంతలత్తయ్య చనిపోతే, మన వాళ్లంతా వెళ్లి చూసి ఏడ్చిరాలా! యింకా ఎంతో మందికి జనం కూడా వచ్చి ఏడ్చారుగా ! బామ్మా! అట్లాగే యిప్పుడు ఆ వచ్చిన బిచ్చగాళ్లని కూడా చూసి ఏడ్చి రావద్దూ! యీపాటికి జనమంతా వచ్చే వుంటారు"— అంటూ మళ్ళా చూడ సాగాడు.

"అయ్యోరామ! నీ కిదేం పిచ్చిరా ! అవ్వెప్పుడ్రా బండి వెళ్లదురా ! నిన్న గాలివాన మూలంగా రోడ్లన్నీ నీళ్లతో మునిగిపోయినయి. ఎటుచూసినా నీళ్లే కనిపిస్తాయి. ఇప్పుడు బండి వెళ్లదు. ఇప్పుడు వెళ్లేదంటే నీ కాళ్లు విరుగుతాయి. అదిగో చూడు ఆ చెట్టు మీద నీళ్లు ఎట్లా పారుతున్నాయో!